చిక్కులఁ గాంచినారు. మీకడగండ్లల్పకాలములోనే నశించును. చీఁకటిరాత్రి యెల్లప్పుడుండునా? అమాత్యచూడామణీ! అంతమాత్ర మాపదకు మీరిట్లు వగవరా.

నల్లి—బాబూ! ఇంకొకమనవి.

ఆ. ఎల్లిగాఁడితల్లి యెలుఁగున కెరయయ్యెఁ। బుల్లిగాఁడిబిడ్డ పులికి నయ్యె
వీరికేమిగాని పెద్దసింగమ్ము నా । యింటిదానిమ్రింగ నేమిచెప్ప.

పుల్లి—ఎన్ని కంతులు కోసినను నాకంటియుంత నొప్పి లేదన్నట్లు చెప్పితివి. దొరగారూ! నాకష్టముముందర వీనికష్టమునకెంత.

గీ. జగతిలోపలఁ జెల్లెలా చచ్చెనేని? । దానియమ్మను మరియొక్కదానిఁగాంచ
వచ్చుఁగాని కన్నకొడుకు చచ్చెనేని ! మరల నాఁడెట్లు దొరకును మానవేంద్ర॰

నల్లి—ఓరి మూఢులారా! వచ్చినపనివిఁ జాడక మీలోమీరు పోట్లాడి చచ్చెదరేమి? మహాప్రభూ!

గీ. కడుపులోఁ జల్లకదల కేకాలమందు । బ్రతుకు మాకు విపత్తులు ప్రాప్తమయ్యె

రాజ—నక్కటా మీరలిడుముల నదలనేల । గొడుగుచాటువారు జడికి జడియనౌనె?

మల్ల—మీరువచ్చినగాని మృగములు చావవు; అవి చచ్చినఁ గాని మాకు బ్రతుకుతెరవులేదు. మీబిడ్డలము. తీగకుఁ గాయబరువా?

రాజ—శబరులారా!

చ. అరయఁగ నింతమాత్రమున కార్తను పొద్వపనొంది యిట్టుమీ
పరివపథంబులన్విడిచి వంతలఁ బొందఁగనేల పొందు మ
త్త్వరగతి వచ్చి భీషణ కృపాణముచేత క్షణంబులోపలన్
గిరిహరి కోలభల్లముఖ కాసన దుష్టమృగాళిఁ జంపెదన్.

ఎల్లి—బాబయ్యా! నాదియొక్క మనవి,

గీ. హాలహాలబృహద్భానునధిక భయముఁ । బాపి యాదితేయులఁ గన్నభంగిఁ
గ్రూరమృగబాధలనుబాపి కూర్మితోడ । నమ్మ బిడ్డలచందాన మనుపుమయ్య॰

రాజ—మీరేల యిక్కరణి వెక్కి వక్కాణింపవలదును. గ్రక్కునవచ్చి యామెకంబులఁ జక్కాడెద. మంత్రివరా! అరణ్యంబున కవశ్యంబుగా నరిగి యుండది దుష్టసత్త్వంబుల పదమదంబు జేసెద. ఆచ్ఛేదనవ్యాపార పారీణులగు మృగయులను మారుతవేగంబులగు జాగిలంబులను వలయు నుపకరణంబులను సిద్ధపఱచునట్లు చేయుము.

ధీమం—చిత్తము అట్లొనరించెదను. (అని నిష్క్రమించును)

ఎల్లి—ఓరి బావా! స్వామివారి ముఖారవిందమును జూడఁగానే మనకష్టములు వెనుకకుఁ బట్టినవి.

రాజ—నిషాదులారా! మీరు పొండు.

నిషా—చిత్తము దండాలు (నిష్క్రమింతురు.)

రాజ—సారంగధరా! సుబుద్ధీ! మీరు వేటకుఁబోయి వచ్చినను మీ రిఁకముందుకి గురువొద్ద విద్యల నభ్యసింపుఁడు.

సారం, సుబు—చిత్తము సెలవుఁ గైకొనియెదము (నిష్క్రమింతురు.)

రాజ—(తనలో) నావివాహంబునకు నొవ్వఁజాలని చిత్రాంగి నూరడింపఁ దన్మందిరంబున కరిగెద. (పరిక్రమించును.)

చిత్రాం—(ప్రవేశించి తనలో) ఆహా! ఈవృద్ధనృపుఁ డెంతమోసము చేసెను. మొట్టమొదట తనకుమారుని చిత్రపటంబునుఁ బంపి నన్నొడఁబఱచి నాపటంబునుఁ జూచి తాను మరుబాఱికిఁ జిక్కి స్వయముగా వివాహమాడెను. అక్కటా! కాముకులకు యుక్తాయుక్తవిచారము జనింపదుగదా! పుత్రునకుఁ దగవు చెప్ప ధరణీనృపుండె ధర్మంబునకు దప్పినఁ దప్పువారెవ్వరు. ఇంతయు నాదురదృష్టంబు కాఁబోలు! ఏమో నావ్రాఁతకు నేనే నిందించుకొనవలయును. అట్లుగాని యూరడిల్లుట యెట్లు?

చ. అసదృశ మోహవిలాసముల నన్నుల కన్నులపండువైన వా
ని సరసఁజేరి మార సుఖ నీరధి నోలల నాడవచ్చుఁ గా
కునుములు వీడనున్న పతి నొందిన దేనిని బాపుకొందు నీ
విసమును ద్రావిచచ్చుటయె వృద్ధుని పొత్తునకన్న మేలగున్.

(చింత నభినయించును)

రాజ—(తనలో) దేవి ముఖవికాసంబు దక్కియున్నది. నాయువన్య ప్రయాణంబున గర్భాకర్షిగావించి యిట్లు దిగులుపడియున్నది. కాని పోనీ జనకేమి కారణంబు? అగును. అనురాగంబు గలిగిన పురుషుని విరహంబునకన్న నుత్తమపతివ్రత కింకొక కష్టమున్నదా? నా ప్రయాణము విన్నంతనే వంతనొందు నింతికిఁ బిట్టపిడుగు వంటి యీవార్త నెట్లు చెప్పఁగలను? అయ్యో! చెప్పకేనఁ బంచశర బాధచేఁ బడియెదనేమో? ఎట్టులైనఁ జెప్పుమూఁడునది యెటువంటిభావ్యము.

(అని చమీపించును.)

సారం—పణంబుల కావ్యానిపడబడి యుకు వెనుకంజవేయుట భూనేతలకు నీతి గాదు కావున నా యభిప్రాయముతో నేకీభవింపుము.

సుబు—నెచ్చెలీ! మంచిచెడ్డలను జెప్పితిని గాని మఱియొకటిగాదు. నీయిష్టము

కూర—మీకు ధర్మోదనే కాలమంతయుఁ గడపుచుంటిరి. పందెము వేయుశక్తి యున్న వేయుఁడు. లేనిచో మాచేత నేమియుఁ గాదని మూనుకొనుఁడు.

సారం—కూరసేనా! ఎంతమాటపల్కితివి. ఖే సుబు.. పణంబులు దూషణంబులని సంశయించుచుంటిమి. కాని నీకును నీరాజునకును జంకి కాదు సుమా? వేయఁగల పందెమేదియో వ్యక్తీకరింపుము. ఒడ్డెదము.

జయ—(తనలో) ఎవరిదేశంబున వ్రాలిన పావురములు వారుస్వాయముగాఁబట్టి తెచ్చునట్లు పందెము వేసెదను. నాపావురంబులు చిత్రాంగి మందిరంబునఁ బెంపఁబడినవగుటచే నచ్చట వ్రాలును. దానిచే నితనికి నామందిర ప్రవేశంబు తటస్థించును. (ప్ర) ఎవరిపావురంబులు గెల్చిన వారికి లక్షరూప్యంబులొసంగుటయే గాక మన పావురంబు లేరి రాజ్యంబున వ్రాలిన వారు స్వయముగాఁ దెచ్చి యొసఁగవలయును. మీకు సమ్మతమేనా?

సారం—మీ సమ్మతమే మాసమ్మతము; ఇందులకు భూమ్యాకాశ గ్రహంబులె సాక్షులు. పావురంబుల నెగర వేయుదము.

జయ—మంచిది.

(అందరు పావురంబుల నెగర వేయుదురు)

సారం—మిత్రమా! సుబుద్ధీ! పావురంబులను జూడుము. (ఆకసమువంకఁజూచి

సీ. నగరబాలకఖేలనోద్ధురహస్తహాసప్రచలత్ప్రథంజపటములనఁగ
నప్సరోనికరుంబహస్తాంబుజహయుగ్మ గాజనిర్మిత ముకురంబులనఁగ
నిర్జరస్త్రీతస్వీప్రతీరవిహారిత శ్వేత హంసపోతంబులనఁగ
గగనసీమంతినీ గళహారవిచ్ఛిన్నమనీయతమౌక్తికంబులనఁగ

గీ. క్షీరసాగరనీహారడిండీరహార। హీరసారస్ఫటిక మందారవార
వైచిత్రనేత్రిధ్రిగుణవశక్షచ్ఛవులనఁ। బావురములొప్పెరవివాహనవంబులనఁగ.

జయ—కన్నులు మిఱుమిట్లుగొల్పఁబోయి విఘ్నపదంబె తమయిల్లుగాఁజేసికొని యుదకుంభారావతంబులు గానరాకున్నవి. అవి యెచ్చట వ్రాలెనో గదా!

(తెరలో)

గీ. గాలిపటము పోలిక నాడి కట్టకడకు। వ్రాలెఁ జిత్రాంగి మేడపైఁ బావురంబు
దరిశితరుఁడౌచు సారంగధరుఁడు పల్కె। మాదిరిమీఁద నీకతి వ్రాలియున్నయట్లు.

సుబు—ఉభయుల మనంబులు నిర్మలంబుగా నుండవలయును గాని యొకరిది యున్న నేమి లాభము.

సారంగ—నీవనుకొనినట్టు లామె దుష్టురాలా? నా పినతల్లి గాదా?

చ. తనయుఁడె దల్లిఁ గోరునని దద్దయుఁ జెప్పితి వెట్టిమాట

సుబు— కో

రిన నొకవేళ

సారం— నమ్మయని పేరిమను బిల్వ మఱొక్క తీరునన్

గనఁ నో

సుబు— యద్ది గాదనుచుఁ గాంచిన

సారం— నీకుఁను తప్పదారినిన్

జనునొకొ వార్ధులింకిన నిశాకర భాస్కర తారలూడినన్

సుబు—పినతల్లిగదా కుమారుని నన్ను గోరునా యని తలంచుచుంటివి గాని యామె యభిప్రాయ మెఱుఁగవు.

క. తనకడ నేనుజమునయినఁ । గని ప్రేఁకొను వల్లిభంగిఁ గామిని మోహం
దనచె తను మెలఁగెను నే । జను నైనను బైగొనును నిజంబిది సఖుఁడా!

కార్యమునకు ముందే యోచించియుండవలెను. పిదపఁ బశ్చాత్తాపపడిన లాభము లేదు.

సారం—సుబుద్ధీ! ఏటికీవు నాకంత గోషి

చ. తనకడఁ జేరి ధర్మపుబధంబు గ్రహింపఁగ వేఁడుదానికిన్
గనికర మొప్పఁ జెప్పఁదగు గాక యిటులాడఁగ నేల మిన్నకుం
డిన బదివేల మొక్కులిక నెట్టి విపత్తును గాంచువన్న నే
నొనరిచినట్టి కర్మమెటులో యటు లే యగు నేననుండినన్.

సుబు—మిత్రమా! నీపట్టును వీడవా?

సారం—ఇందు పట్టేమియున్నది?

సుబు—

గీ. పావురంబుకై పినతల్లి భవనమునకు । నేను బోయెదననుపట్టు నీకు నేల
యొవరిఁ బంపిన నేరుండు రింత పాటి । పనికి నీవేల యటకేఁగవలయుఁ జెపుమ.

సారం—మిత్రమా! నీవు వినియుంటివిగదా! నే నాజయసేనునితో స్వయముగాఁ బట్టి తెచ్చెదనని శపథంబును జేసియుంటిని. ఇప్పు డసత్యమాడి తద్దోషంబు నొందజాల

ధర్మమారి నాపతివంటివాఁడవు. కావున నీకడ దాపురములేక నే నొకటి చెప్పెదను. అతఁడుకాఁడు నిన్నొకవనిత యభిలషించిన సమ్మతింపకుందువా ?

సారం—శివశివా! అమ్మా ! నేనేకపత్నీవ్రతుఁడనుగదా! నాచిత్తమెఱుంగక యెవ్వరభిలషింతురు ?

చిత్రాం—నిన్నొకవనిత యభిలషించెను. నవ్వులమాటకాదు.

సారం—అట్లయిన నామె నామనం బెఱుంగదనియే స్పష్టంబుగాఁ జెప్పవచ్చును.

చిత్రాం—ఆమెరూపవతికాదని తలంపఁబోకుము. ఆమె రూపంబు వీక్షించిన వండునకయిన వలపుపుట్టి తీరవలయును. ఆమె పుట్టిన పిదపఁ గవులు స్త్రీవర్ణనమందు శివమెత్తి యతిశయోక్తులను వ్రాయుదురను నిందను బాపికొనిరి. ఆమెను నీకొఱకే నలువసృజించినాఁడు. అన్నిటను నీకుఁ దగినది: రూపవతి.

సారం—అమ్మా ! రూపవతియైననేమి? కాకున్ననేమి? కనకాంగితక్క తక్కిన తరుణులు నాకుఁ దల్లులేసుమీ !

చిత్రాం—నిన్నుఁ గోరినదియుఁ గనకాంగియే; సంశయింపవలదు. (తనలో) కనకాంగీ! నీపుణ్యమేమి? అక్కటా! యెవ్వతయో జవ్వనివలచినదనిన నిట్లు చెప్పె. ఇంకఁ దిన తల్లిని నన్నొప్పుకొనునా? అందని మ్రానిపండ్లకు నాసనహించిన చందమాయెం. మనోరమా ! నీపంతంబును నవలీలగా నెరవేర్చుకొంటివి నేనేవ్యర్థురాలను. సర్వవిధంబులచేత వ్యర్థురాలనే, (యోజించి) కానిమ్ము శక్తిఁగొంచనలేక పరిత్యజించెదను. మీఁదఁ గామదేవుఁ డున్నాఁడు. (ప్ర) సారంగధరా! ఆమెను జూడకపోవుటచేత నిటులాడుచున్నావు గాని నిజముగాఁ జూచినచో నిటులాడెదవా ? ఆ పొలఁతి పోలికను జెప్పెదను. నన్నుజూచి యామెను నేఁడే చూడనక్కఱలేదు. ఇరువురకును భేదము రవంతయును లేమింజేసి యామెనుజూచి నన్నునియు నన్నుఁజూచి యామెయనియు నెఱిఁగినవారే భ్రమించెదరు.

సారం—అమ్మా ! ఏఁయీ యపరిష్కృతపరిశంస ? ఇహమా ? పరమా?

చిత్రాం—గుట్టబయలగునని శంకింపవలదు. ఒరులకంటఁ బడకుండ రహస్యంబును గాపాడెదను

సారం—అమ్మా ! రహస్యమని యక్రమము చేయవచ్చునా ? వినుము.

ఆ. పరుఁడెవండు నన్ను బరికింపలేదని । తుదకుఁ దృణమెయైన దొంగిలింప
రాదు చీమనైనఁ బ్రాణంబుఁ గొనరాదు । కనువమునకు గుట్టొకండుగలదె.
పరమేశ్వరునకుఁ గన్నులు గప్పెదవారెవ్వరు?

నేఁటితో నంతరించెదనుగదా! ఇఁక నా సఖి మనోరమ మోము నెట్లు గాంతును? కాంచకేమి? సఖీ! మనోరమా!

మనో—(ప్రవేశించి) అమ్మా! విచారముగా నుంటివి. నీ మనోభిలాషంబు నెరవేర లేదా యేమి? నావీనుల నమృతము పోసెదవా? విషము పోసెదవా?

చిత్రా—మందభాగ్యలకమృతమా? వాఁడు రాతిగుండె గలవాఁడుగదా? ఎన్నిమాయలు చేసిన నవియన్నియు నిష్ఫలంబులయ్యె. ఎంతబతిమాలిన నావంతయు దయబూనఁడయ్యె. నిందించినను బాధములేకపోయె. నేరముల భయంబు బెట్టిన నణుమాత్రము ధృతివీడఁడయ్యె. ముందే యుపాయంబు తోఁచదు. ఉపాయమేటికి? వాని మూలాన బలవంతముగాఁ జచ్చునంత రోగం బొదవె. ఇంతదనుక వాఁడు వచ్చి నన్నలరించునని కొనయూపిరితో నుంటిని. ఇప్పుడదికూడఁ [illegible] వీడవలసివచ్చె.

మనో—అమ్మా! నీ మాటయే వినలేదా? ఎంతద్రోహి!

చిత్రా—అయిననేమి? వీఁడెక బ్రతికి బట్ట గట్టునా?

మనో—ఇట్టి మూర్ఖులు బ్రతుకనేమి?

చిత్రా—బ్రతుకువాఁడైన నాయానలేల యంగీకరింపఁడు? నా ధవుఁడు వచ్చిన తరువాత జూడుము.

మనో—ఏమిచేసెదవు?

చిత్రా—వానిచే బలవంతంబునఁ బట్టఁబడినదానివలె నుండెద నేఁడు నాథుండు వచ్చునని వింటిని. వచ్చుసమయంబయినది నే నీగది తలుపుమూసి యేడ్చుచు నేమియుఁ జెప్ప విదానివలె నున్నన్నో మాయలు చెప్పెదను. నీవును సమయము వచ్చినప్పుడు తోడుపడవలయును.

మనో—ఆసంగతి నాకు వేరె జెప్పవలయునా? సారంగధరుని యందే దోషమున్నదని కోటి బొంకులయిన బొంకెదను. (ఆలించి) కాలిచప్పుడు వినవచ్చుచున్నది. రాజుగారే యయియుండవచ్చును. నేను బోయెదను, నీవు నీ ప్రయత్నంబున నుండుము.

(నిష్క్రమించును.)

చిత్రాం—గది తలుపులు వేసికొని పండుకొని మొట్టమొదట నా నాథునికయి పరితపించియుఁ బిదప నతనిని సారంగధరునిగాఁ బయికి నెంచి యనంగీకారమున జీవాట్లను బెట్టియు టంక మరికొన్నట్లు బొంకెదను. (అని తలుపులు వేసి పండుకొనును.)

రాజ—(ప్రవేశించి) ఎన్నిదినములకు నా సుందరి సుందర మందిరంబుఁ గాంచి యానంద మొందఁగలిగితిని. ఇప్పుడుగదా నా వేటయందలి శ్రమ యంతయుఁ దీఱినది. ఎట్టి

వలయును (ప్ర) ఓసుందరీ! నీజీవితేశ్వరుండు వచ్చినాఁడు జీవంబుల విడుచునంత నిలుగు నీకేమివచ్చె? తలుపుఁ దీయుము.

చిత్రాం—ఔరా! సారంగధరా! ఎట్టిమాయలు పన్నుచున్నావు.

చ. పొలఁతుక నీదుభర్తనని బొంకులనాడెద వంతమాత్రనిన్
దలఁతునె భర్తగా నివిగదా యవలోడ వసంతమాసు భం
గులఁ బతిచెంతలేమి నికఁ గోరిక పండెనటంచుఁ దాటియా
తుల వడిఁ గట్టవచ్చితివొకో చెవు లీమెకుఁ దప్పఁగుట్టిరే.

శా. ఏమి ప్రేలెదు నాల్కచీలికలుగాదే పక్కునన్ వ్రక్కలై.
భూమిన్ దూలదె నీదుమస్తకము జెప్పంబెట్టి కొట్టింతు సీ
సీ! మూర్ఖా యిఁక నోరుమూసి చను డాసెన్ జావు నీతొత్తురే
రీమూలన్ బడి యింత యంత తినిరో యేమన్న నీవోర్వఁగన్.

ఉ. పుట్టితివేని సర్వజన పూజ్యతఁ గాంచిన రాజుకడ్పునన్
బట్టితివేని నీజనకు పాణితలంబును నేను సాధ్వినై
మెట్టితివేని నీగృహము మేదిని ధర్మము గల్గెనేనియా
కట్టిఁడి వేగ వ్రద్దలగుఁ గావుత నీతల వేయి చెక్కలై.

తండ్రి చేపట్టినదానినిఁ బట్టవచ్చితివా? నీకు వావివరసలు లేవా? సీ! మూఢుఁడా! నీవు పెట్టుచున్న చెట్టలకు నాయట్టిసాధ్వి యిప్పటికే మేనువిడవవలసినది కాని నా నాథుండు దగ్గరలేమి నొంటరిదానిని బలవంతముగా మరణించుట యుచితము కాదనియు నాథుఁడువచ్చినపిదప నమ్మహానీయ సుందర పాదారవింద సన్నిధానమున విడుచుటకై ప్రాణంబుల నెట్టులెట్లో నిల్పుకొంటిని.

రాజ—ఎవరో దేవిని బాధించుచుండిరని యెంచ నిప్పటికిఁ గదా! సారంగధరుండని ముంజేతి కంకణంబువలె స్పష్టమయినది. (కోపముతో)

గీ. క్రూర నీకామమును దీర్చుకొనుట కొఱకు । వెలఁది పినతల్లి వలయునే వృజనభీతి
వదలి ప్రసాదమును విడువంగఁ బాత । కుండు దేవాలయమ్మును గోరినట్లు.

నాదగ్గఱ నున్నప్పు డెన్నియో నీ నీతులు చెప్పితివి తుదకు నీతులన్నియు నీ రీతిగాఁ బరిణమించెనా? నీకుఁ జిత్రాంగి చెప్పినటుల కాలంబాసన్నమైనది కాఁబట్టియే నీ కీబుద్ధి పుట్టినది. "వినాశకాలే విపరీతబుద్ధి" యను వాక్యోక్తి తప్పునా? (కోపముతో) మూఢా! సారంగధరా!

నాథా ! పరిణయసమయంబున,

చ. గళమునఁ దాళిబొట్టులిఁ గట్టెడు దిష్టమునందు మత్తపః
ఫలము ఫలించెనింకఁ గొఱవాసెను ధన్యతఁ గంటినంచు నే
దలఁచితిఁ వ్యర్థమయ్యెనది తాశొకకొంచఁగ నైన నొక్కటిం
దలఁచునటన్న వాక్యమె యథార్థముగా జనె నేమిసేయుదున్.

సారం—

గీ. మృగయుభంగిఁ గారుణ్యంబుమిగులమదినిఁ । దొలఁగికటకటా నీదుగొంతునకు బిగువు
గాఁగఁబోసిన యురితాడుగానియిద్ది । కాంతమంగళసూత్రంబు కాదుకాదు.

సుబు—(ప్ర) ఆర్యా! మిత్రమా! నీయవస్థ యెంత సంతాపకరంబయినది.

సారం—సఖా ! సుబుద్ధీ ! వగవకుము.

చ. కనులనుగాన కెవ్వరికిఁ గాని విపత్తును జేసినాఁడనో
మునుపటిజన్మమందు నదిమూఁడెను దప్పక నేఁటికేయితో
వనజభవుండు నాకిడిన బత్తెముచెల్లెనుగాన నింక నే
మనఁగలవయ్యె నీకుఁ జెలి మాతకుబిడ్డఁడుఁ గాంతుఁ డాలికిన్.

ఇంతకు జననమరణంబులును వియోగసంయోగంబులును ప్రాణులకు నైసర్గికంబులుగదా ! మనమేమి చేయఁగలము.

సు-సీ. అనుఁగుసంగడికాఁడయని కడ్పులోమాట ని కేరునాతో వచింతురయ్య
ర—అమ్మాయనుచుఁ బిల్వనాదట నెవ్వారిఁ జేరి మొగము నెంతో నేసికొందు
క—నెవ్వానిపాదంబు లింక నీభవవార్థి నౌకగానిచ్చులనమ్మదాన
ను—మంచిచెడ్డలఁ జెప్పుమంచు నింకెరునాపాలికి నిరతంబు వత్తురయ్య

రత్నాం—

ఆ. ఏనిచుంచుదువ్వి యెల్లలోకంబుల । నేలినట్టులింక నింపుగొందు
నేనినింక నాదు ప్రాణంబులకంటె వి । శేషమగుఁ దలతుఁ జెప్పుమయ్య.

మత్తకోకిలలు.

రత్నా—ఏలసంపదలేలభోగము లేలజీవనమేలరా
పాలుకారెడు బాలుఁ బాసినఁ బ్రాణమేఁగతి నిల్చురా

సారం—మేలువచ్చును గీడువచ్చును మేదినీశులకేనియున్
గాలకర్మముచేత దానినిఁ గాంచకుండఁగ శక్యమే

చిత్రాం.—

ఉ. మిన్నును మన్ను నెఱుఁగక మేలిది కీడిది యంచు నెంచక
న్నన్నకరాంఘ్రుల నఱకనంపితిగాఁ గలదంతయయ్యె నా
పున్నమ చందమామ సరిపోలిన నీనగుమోము గోమునిం
కెన్నఁడుఁ జూడకున్న మది నెట్టులఁ బాయును బాళిచీఁకటుల్.

రాజ.—ఈ గాలు సేతులు నఱకఁ బంపినది నాకుమారుని గాదుగదా! ఏల యీతొందర? కొంచెము శాంతించిన దానియంతనదియే తెలియును.

చిత్రాం.—

చ. మదనుని కేళిదేల్పని తమంబున నిందను మోపి కాననీ
పదములఁ జేతులన్ నఱకఁ బంపితి భూధవుచేతఁ బాపసం
గదని పొదుంగ గోసినటు కాయము నీయది యున్న మారసౌ
ఖ్యదశలు లేకపోయినను గన్నుల నైనను జూచుచుందుఁగా.

రాజ.—ఔరా! దీనికి వానియందుఁగల యనురాగము వేఱె చెప్పవలయునా? ఓపిగ్గిఁడి ఏమి చెప్పనుంటివో యొక్కటియయిన దిగఁబడకుండఁ జెప్పుము. ఓ రాజరాజ నరేంద్రా! కలికి కలవరింపుచున్నదేమో? (తలయూఁచి) అటులైన మింక నుకాంతి చేతను జూచెదను.

చిత్రాం.—

ఉ. అంగజరూపయంచుఁ గనకాంగియు హా తనయాయటంచు ర
త్నాంగియు నేడ్వనీదు విలయంబునకుం గడు హేతువైన చి
త్రాంగిని జంపుచున్ బలిమిఁ బ్రాణము వాసితి నీవు నేను సా
రంగధరాయటంచు నిఁకఁ బ్రాణముఁ బాసెద నిన్నుఁ డాసెదన్.

పావురంబునకై నీవు రాగా వావియయిన దలంపక నిన్నుఁ గోరినను వలదమ్మా యంచు నీవెంతయు వచించితివి. అదివినక నీపావురంబుల నీయొక్క పైఁజెఱఁగును లాగికొని నీయందలి తప్పుచే నీకల్లలు కొల్లలుగాఁ జెప్పి నీతండ్రిచే శిక్షింపఁ జేసితిని నిన్ను శిక్షింపఁగా నీతల్లికిఁ బుత్రదుఃఖమును నీసతికి వియోగదుఃఖంబు వచ్చెనుగాని నాకు మారసౌఖ్యం బలవడలేదు అటుల లేకపోవుటయేగాక నిజ మెఱింగిన సుబుద్ధి మొదలగువారు చిత్రాంగి యిట్టిదని చెప్పుకొనుట కవకాశము కలిగినది. పలుపురితోపలఁ దలవంపులయ్యె నేదియొమొటులయినను గోరిక కొఱనాగదయ్యె హా సారంగధరా! శిరీషకుసుమకోమలశరీరా! వనితాజనచిత్తవిత్తచోరా! రాజరాజనరేంద్ర గర్భపయోరాశిరత్నాకరా! సారంగధరా! వ్యాధకులాధిష్ఠిత సారంగధరా! సారంగధరా! నాకోరిక యీలోకమునందుఁ దీర్పకపోయినను పరలోకమందైనను దీర్పుము.

రాజ—హా! కుమారా! సారంగధరా! కలుషవిదూరా! యీకడుపుమంట నెట్లు చల్లార్చుకొందునోయి.

చ. తనయులు లేరటంచు నెలఁతాల్పను గూర్చి తపంబొనర్చి యీ
యనకృపచేత నిన్నడసి యన్వయ మభ్యుదయంబుఁ బొందు నిం
కనుచు మనంబునం దహరహంబును రంజిలుచుండఁ జిన్ననా
యన! యిటులింత వేగనె శతాబ్దములక్కట నీకునిండెనే.

రత్నాం—హా తనయా

మ. కరకంజంబులు మోడ్చి మ్రొక్కఁగను మార్కండేయు డుండిక్కన్నిరం
తగమున్ వర్ధిలుమంచుఁ బల్కితిని వాతప్పద్ది లేకప్పుడే
త్వరగాఁ జావుమటంచుఁ దిట్టినను నోతిండీ! శతబ్దంబు లీ
స్థిరజీవింతువు తిట్టుతిన్న జనులే జీవింతు రెక్కాలమున్.

కన—హా! జీవితేశ్వరా!

గీ. వెదకుదమటన్న దోషంబు వీసమైన। నరయకట్టి నీవెతఁ జెవులార వినియు
గ్రక్కనను గుండె బ్రద్దలుగాకయుండె। శిలయొవజ్రమొ లోహమో తలఁప నేది.

సుబు—హా మిత్రమా! అభీలారణ్యంబులో,

మ. కరపాదంబులుపట్టి ఘాతకులునిన్ ఖండించునావేళ నే
కరణిన్ భీతిలితో విచారపడితో కాపాడరండంచు నె
వ్వరినే కైవడిఁ జీరితో

రాజ— జనకునిన్ బాపాత్ము నేమంటివో

రత్నాం—యరవిందాసను వ్రాఁతనెంచుకొను చస్మ్రాయంచు నెట్లేడ్చితో.

చ. అరసిన రావిచెట్టులకు నన్నిఁటికంబువులిచ్చి గుళ్ళగో
పురముల చుట్టునం దిరిగి పుట్టలకెంతయుఁ బాలువోసి శ్రీ
కరులిడినట్టి తాయెతుల గట్టుచు సోదెలఁ బృచ్ఛనేసి యీ
శ్వర సుతుఁ గాంచుటల్ సవతి సత్తిక్రిమ్రింగుట కప్పగించదే.

కన—

చ. అనుపమరూప సద్గుణము లన్నియు నాపతి యుందె చూడ నీ
వొనరిచినంత నేమిఫల మూర్విని నాలుగునాళ్లు హాయిగా
మనుపఁగలేకపోతివి రమాతనయా సురసేవఁజొక్కు నీ
కనువగుమార్గముల్ తెలియునా నిను వేయి పుటాలు పెట్టినన్.

రాజ — హాకుమారా! సారంగధరా!

గీ. ఆత్మజానంద మొనరించి యంతలోన । విడిచి యాత్మజదుఃఖంబు పెట్టినావె
వచ్చి మోదంబు కలిగించి పానిపోయి । తానె ఖేదంబు కలిగించు ద్రవ్యమట్లు.

రత్నాం — హాదైవమా!

గీ. కొడుకు కర్ణధారుఁడు గాఁగఁ గొడుకు హితుఁడు । కరము తెరచాప కాఁగ జూక్కాని గాఁగ
దకరఁగోడలు నాహర్షతరణి సుఖ । వార్ధిఁ ముంచెఁ జిత్రాంగి తుపానుగాలి.

రాజ — చిత్రాంగి దుష్టురాలని నలువురినోటిలో బడెను గాని నాకుమారుఁడా చిత్రాంగి గిత్రాంగి మాయలచేఁ జావఁడని నాయభిప్రాయము. వాఁడు ధర్మమార్గప్రవర్తకుఁడు గదా! అట్టివాని నేసుహాత్ముఁడైనను గాపాడక మానఁడు. నేను బిలిచెదను. వాఁడేల రాకుండునో తండ్రీ! సారంగధరా!

సీ. భూపాలసుతులు నీపాడఁగానవచ్చిరి చూడరాకున్న నాతోడునుమ్మ
కల్యాణిమీయమ్మఁ గనిపల్కరింపక యుండినవామీఁద నొట్టునుమ్మ
కీరవాణిని నీదు వారనింగనకున్నఁ బట్టినామంట గన్పట్టునుమ్మ
మలయమారుతమట్లు మాదిక్కునకుఁ జేర నటులైన నను జంపినట్లునుమ్మ

గీ. కన్నడ సలిపి మమ్ములం గానకున్న । నయ్య గురుపాదములు దప్పినట్టునుమ్మ
తోడివారలదుఃఖంబు వీడఁజేయ । వేనిఁ దండ్రి మీయమ్మపై నాననుమ్మ.

సీ. సుకుమారమమునఁ జేర నిఁక రారయని చీర ననుకంప జనియింప నరయవేమి
పతిబూటకపుమాట మతి నాటవిధిదాఁట కిటుచేయ శుభబాయ నెంచవేమి
నినుఁ బాసి సిరిరోసి నెలఁగాసిఁ గనఁ డాసి వగదీర మనసారఁ బలుకవేమి
ధృతిమాలి వెతసోలి గతిమాలి క్షితిఁ గూలితిమి గావఁగను లేవఁదీయవేమి

గీ. అఖిలగుణవార సూరిచిత్తాబ్జమార । దర్పకాకారవిజితోగ్ర దస్యువీర
జలధిగంభీర కనకాద్రి సదృశధీర । రార నాకుమార కుమార రారరార.

క. ఎన్నఁగరాని తప్పిదము లీవొనరించితి వేనవేలు గా
నన్నను జూడరాదనుచు నాదరిఁ జేరక యున్నమాని యు
న్నెన్నఁడు పల్లు నెత్తి పలుకింతయు వాడని యమ్మఁ జేరి యీ
యన్నను గోరకుంటఁగను మాత్మజచిత్తము వచ్చినప్పుడే.

ఎన్నోవిధంబుల నెంత బతిమాలినను రాకుంటివి నీకపకారముఁ జేసినవాఁడ నగుటచేతనా? అటులయిన వినుము,

క. నికయు నిశ్చయంబుతెలిచి నీరజనేత్రిను గృష్ణవేణి నేఁ
జేకొనినట్టి తప్పు పతిసెప్పినవాక్యము నమ్మి నీయెడఁ

ఉ. ఏలితి మేదినీతలము నింద్రునిభంగిని వైభవంబుల
జ్జాలఁగ గంటి దేనిపయి నాకిఁకఁ గోరిక గల్గదింతకున్
గాలము చెల్లిపోయెఁగద కాలునికాకలఁ గాంచకుంటకున్
శూలిభజింప నేగువాఁడ జొచ్చెదమీఁద ధరిత్రి నేలుమా.

ఉ. మానవలైన తేనెయని మేదినిసౌఖ్యము లిష్టియంచు నే
నోసితి దైవమెక్కుఁడని యోయుచునుందును నిచ్చలట్టి నా
కీ సుఖరాజ్యమేల ధనమేల గణింతునె శాంతిపూటిపై
నాపయిఁ గిందుగాంచు జనకా విధి మీఁ దెలిసంచు నెంచకే.

శాశ్వత బ్రహ్మానంద సౌఖ్యంబువిడిచి తుచ్ఛవిషయసుఖంబు లనుభవించుటకు నామన సొప్పదు. కావున నేనీ మత్స్యనాథుని వెంటనరిగెద.

రాజ—తండ్రీ! నిన్ను విడువజాలను. యౌకట్టుచూచినను నీవొక్కఁడవే పుత్రుఁడవు పితలకు నేఁటితో నివాపవారియందు నిరాశను జేసెదవా? ఇంతియేగాక.

సీ. పరమాన్నములు మేము చవులూరదినుచుండఁ గందమూలాదులఁ దిందువయ్య
ర—తులలేని సరిగవల్వల మేము గట్టంగ, గాషాయవస్త్రముల్ గట్టుదయ్య
క—ఘనచందనపు బూతలను మేముబూయంగ బూదికాయమునిండఁ బూయుదయ్య
చి—స్వర్ణసౌధములలోపల మేము వసియింపఁ గాంతారమందు వసియింతువయ్య

మంబు—

గీ. మృదులశయ్యాతలంబుల మేము సత్త। మిల్లరానేలపైన నత్తమిల్లెదయ్య

రాజ—

అకట మేమట్లు సౌఖ్యంబు లనుభవింపఁ। గష్టపడనీకు వ్రాఁతేమి కాలెనయ్య.

సారం—మీరేల నన్ను నివారింపఁజేసెదరు? నేను బోయెదను.

కన—మనోహరా! మీప్రియురాలి నన్నేమి చేయఁదలంచి యేగుచుంటిరి? నామనవి నంగీకరింపుఁడు.

మంబు—మిత్రమా! మేమును మీతో నడువవలసినవారమే.

సన్న—సారంగధరా! నీజననీ జనకుల ఋణము దీర్చుకొనుము వారికి శోకాభంగమేల జేసెదవు? జ్ఞానసంపన్నుఁడై రాజ్యముఁజేసిన జనకుని నెఱుఁగవా? నామాటవిని నిటనుండుము.

మాన—సారంగధరా! ఈసన్నయభట్టారకుని వచనము పెడచెవిఁ బెట్టఁదగినది కాదు. నీకవశ్యంబుగాఁ గర్తవ్యము నేనును వీరి యభిప్రాయముతో నేకీభవించినాను. నీవిచ్చట నుండుము.

# వైద్యగ్రంథములు

| | |
|---|---|
| బసవరాజీయము | 7_0_0 |
| చింతామణి రెండు వ్యాఖ్యానములు | 10_0_0 |
| గుణపాఠము | 2_8_0 |
| చికిత్సాసారం | 2_8_0 |
| అనుపానమంజరి | 0_8_0 |
| అనుపానతరంగిణి | 0_12_0 |
| అనుపానరత్నాకరం | 0_12_0 |
| అశ్వవైద్యశాస్త్రం | 2_8_0 |
| కాలజ్ఞానం | 0_4_0 |
| ధన్వంతరి నిఘంటువు | 2_8_0 |
| నాడీ నక్షత్రమాల | 0_4_0 |
| నాడీజ్ఞానం | 0_4_0 |
| నేత్రదర్పణం | 0_8_0 |
| వైద్యామృతం | 1_4_0 |
| సద్వైద్యజీవనం | 0_8_0 |
| సుశ్రుతకారికం | 2_8_0 |
| బృహద్వైద్య రత్నాకరం | 2_8_0 |
| మాధవ [illegible] చంద్రిక | 2_8_0 |
| అనుభవవైద్యం 4 భాగములు ఏక బైండు | 2_0_0 |
| [illegible] 4 భాగములు | 4_0_ |
| [illegible]వార్తికం | 1_8_0 |
| వ్యవహార్తికం | 1_8_0 |
| అగస్త్యవార్తికం | 1_8_0 |
| రసప్రదీపిక | 0_4_0 |
| వైద్యశతశ్లోకి | 0_8_0 |
| మదన నిఘంటువు | 0_10_0 |
| నాడీ రక్తప్రవాహము ధాతు వృద్ధి రోగములు మొదలగునవి | 1_8_0 |
| పర్యాయపద గుణకల్పం | 2_8_0 |

| | |
|---|---|
| శతశ్లోకతరంగిణి | 0_8_0 |
| పథ్యపాఠావళి | 0_4_0 |
| మాధవనిదానం | 2_8_0 |
| రసేంద్ర చింతామణి | 1_4_0 |
| అశ్వలక్షణ సారసంగ్రహం | 0_6_0 |
| అశ్వచికిత్సాసారం | 1_0_0 |
| దంతశోధిని | 0_6_0 |
| గ్రహచికిత్స | 0_8_0 |
| వైద్యప్రస్తారం | 0_8_0 |
| ఆరోగ్యదర్పణం | 0_4_0 |
| యునానీ వైద్యం | 0_12_ |
| ధన్వంతరి వైద్యచికిత్సాసారం | 0_12_0 |
| వస్తుగుణదీపిక యనగా [illegible] గారు రచియించిన ప్రసిద్ధగ్రంథము ... | 5_0_0 |
| వృక్షశాస్త్రం | 1_8_0 |
| సుఖరోగ చికిత్సాసారం | 1_8_0 |
| సుఖరోగ చికిత్సారత్నాకరం | 0_8_0 |
| సుఖరోగ చికిత్సాచంద్రిక | 0_9_0 |
| [illegible] వైద్యం | 0_4_0 |
| మహాదేవ పశువైద్యం | 0_6_0 |
| వాగ్భటం అష్టాంగహృదయ మను సూత్రస్థానము | 6_0_0 |
| డాక్టరు చికిత్సాకల్పవల్లి అనుష్ఠానత్రయంబులు | 10_0_0 |
| ఆయుర్వేద సారసంగ్రహం | 0_8_0 |
| శివుడు చెప్పిన మూలికా మంత్రశాస్త్రం | 0_12 |
| రసరత్నాకరం | 0_12_0 |
| కఫరోగనివారిణి | 0_4_0 |
| ధన్వంతరి | 0_3_0 |

వలయువారు:—

## కొనంశెట్టి శేషగిరిరావు అండు బ్రదర్సు.

బుక్ సెల్లర్సు, ఏలూరు, కృష్ణాజిల్లా.